విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శుక్రవారం 09, ఆగష్టు-2024 4 పేజీలు

నృత్య పాఠశాల జిల్లాకే తలమానికం

-సొంత భవనం ఏర్పాటుకు కృషి
-జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని డాక్టర్ ఎస్ పి.బాలసుబ్రమణ్యం ప్రభుత్వ సంగీత పాఠశాల నెల్లూరు జిల్లాకే తలమానికమని, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ అన్నారు. ఆ పాఠశాలను ఆయన పర్యటించి పరిశీలించారు. సంగీత పాఠశాలలో విద్యార్థులకు ఇస్తున్న శిక్షణ పై వివరాలను, ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ సాహితీ సంగీత రంగంలో మహోన్నత కళాకారులకు కేంద్ర బిందువు అని అభిప్రాయం వ్యక్తం చేశారు. మన సంస్కృతులను కళలను మరిస్తే మనల్ని మనం మరిచి పోయినట్లు అవుతుందని తెలిపారు. మన సంస్కృతులను కాపాడుతూ ఇప్పటికీ సుమారు 380 మంది కళాకార విద్యార్థులు శిక్షణలో ఉండడంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వ సంగీతం నృత్య పాఠశాలకి సొంత భవనం లేకపోవడం ఆలోచించాల్సిన విషయం అన్నారు. సొంత భవనం ఏర్పాటు కై రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళతానని తెలిపారు.
అరుదుగా కనపడే వీణా, మృదంగం, భరతనాట్యం, పలు కళాకార పరికరాలు ఈ పాఠశాలలో ఉన్నాయని

2

పోలీసుల అండతో ఇంటిని కూల్చివేసిన టిడిపి నేతలు : ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్రబ్యూరో నెల్లూరు: ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోని నందిపాడు గ్రామంలో టిడిపి నాయకులు చేసిన విధ్వంసంలో వైసీపీనేత ఇల్లు కోల్పోయాడు. ఈ మేరకు వైసిపి బాధితులను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,ఉదయగిరి నియోజకవర్గఇంచార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి పరామర్శించి కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని భరోసా నిచ్చారు. బాధితుడు శ్రీనివాసులుకు 50 వేల ఆర్థిక సాయం చేశారు. నెల్లూరు జిల్లా దుత్తలూరు మండలం నందిపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నేతలు వైసిపి నాయకులు వెంకటేశ్వర్లు ఇంటిని ధ్వంసం చేసి జెసీబీతో ప్రహరీ గోడలు కూల్చివేశారు.ఈ అన్యాయంపై వైసీపీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ ఇంచార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డిఅక్కడికిచేరుకొని బాధితులను పరామర్శించారు. జరిగిన అన్యాయంపై పోలీసులను ప్రశ్నించారు. పోలీసులు ఏకపక్షంగా టిడిపి నేతలకు కొమ్ము కాయడం సరి కాదన్నారు.బాధితుడు 2021 లోనే ఇంటిని కొనుగోలుచేసి నివాసం ఉంటున్నాడని తెలిపారు.ఇంటి వివాదంపై కోర్ట్ బాధితుడికి అనుకూలంగా ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చినప్పటికీతెలుగుదేశం పార్టీ నేతల ఆండతో ఇంట్లో ఉన్నవారిని బయటికి లాగి జెసిబితో అర్ధరాత్రి వేళ ఇల్లు కూల్చివేయటం దుర్మార్గ మన్నారు. తెలుగుదేశంపార్టీఅధికారంలోకి వచ్చినప్పటి నుంచి వైసిపి నేతలపై దాడులు పెచ్చు మీరి పోయాయన్నారు. లోకేష్ రెడ్ బుక్‌తో వైసీపీ నేతలను వేధించడం,అక్రమ కేసులు బనాయించడంచేస్తున్నారని దుయ్యబట్టారు. వైసీపీ నేత వెంకటేశ్వర్లు ఇంటిని టిడిపి నాయకులు పోలీసులు సహాయంతో కూల్చివేయడం దుర్మార్గమన్నారు. ఈవిషయాన్ని రాష్ట్రపార్టీ దృష్టికి తీసుకువెళ్లి బాధితుడు వెంకటేశ్వర్లుకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా చూస్తామన్నారు. అనంతరం ఇటీవల టిడిపి నాయకులు చేతిలో దాడికి గురై ఆర్థికంగా నష్టపోయిన వైసీపీకార్యకర్త శ్రీనివాసులకు జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మేకపాటి రాజగోపాల్ రెడ్డి ,50 వేల రూపాయల చెక్కును అందజేశారు.

18 నుండి వెంకయ్య స్వామి ఆరాధనోత్సవాలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ఆగస్టు18 నుండి24 వరకు జరుగనున్న భగవాన్ వెంకయ్య స్వామి ఆరాధనోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సంబంధిత అధి కారులు కృషి చేయాలని నెల్లూరు రెవిన్యూ డివిజనల్ అధికారి ఏ మలోల కోరారు. గురువారం వెంకటాచలం మండలం గొలగమూడి గ్రామంలోని వెంకయ్య స్వామి ఆశ్రమంలో భగవాన్ వెంకయ్య స్వామి 42 వ ఆరాధనోత్సవాల ఏర్పాట్లపై సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డిఓ మలోల మాట్లాడుతూ ఈనెల 18 నుండి వారం రోజులు పాటు జరిగే భగవాన్ వెంకయ్య స్వామి ఆరాధన బ్రహ్మోత్సవాలకు లక్షలాది ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్లుగా ఏర్పాటు చేయవలసిందిగా సూచించారు. దేవాలయంలో స్వామివారి దర్శనం, అన్నదానం కేంద్రాల వద్ద భక్తుల రద్దీని నియంత్రించ డానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. దేవాలయ ఆవరణలోశాశ్వత బారికేడింగ్వ్యవస్థఉన్నప్పటికీ, భక్తులరద్దీ కనుగుణంగా దేవాలయ వెలుపల భద్రతను పర్యవేక్షించాలని పోలీస్ అధికారులకు సూచించారు. అదేవిధంగా సరియైన పార్కింగ్ ప్రదేశాలు గుర్తించి తగు సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ, రవాణా అధికారులకు సూచించారు. నెల్లూరు ఆర్టీసీ బస్టాండ్, ఆత్మకూరు బస్టాండ్ నుండి గొలగమూడి ఆశ్రమం వరకు భక్తులకుప్రత్యేక రవాణా సౌకర్యం కల్పించవలసిందిగా ఆర్టీసీఅధికారులకు సూచించారు. అదేవిధంగా దేవాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా పంచాయతీ అధికారులను ఆదేశించారు. దేవాలయం ఎదురుగా ఉన్న సిమెంటు రోడ్డుకు రెండు వైపులా వివిధ రకాల షాపులు ఏర్పాటు చేస్తున్నందున, భక్తులు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా

2

వక్ఫ్ ఆస్తుల సవరణ బిల్లు వ్యతిరేకించాలి- సిపిఐ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : పార్లమెంటులో వక్ఫ్ ఆస్తుల సవరణ బిల్లుకుతెలుగుదేశం, జనసేన,వైసిపిలు వ్యతిరేకించాలని సిపిఐ నగర సహాయ కార్యదర్శి సిరాజ్ అన్నారు. ఆజాద్ సెంటర్ ఇన్సాఫ్ కార్యాలయంలో గురువారం జరిగినవిలేకరులసమావేశం లో సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్,ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ అహ్మద్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ముస్లింల భూ యాజమాన్య హక్కులను హరించేందుకు, ద్వితీయ శ్రేణి పౌరులు మార్చే కుట్రలో భాగంగా వక్ఫ్ బోర్డు ఆస్తులను సైతం కాజేయడానికే ఏకంగా 40 సవరణలు సవరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెడుతున్నారన్నారు. దీనిని వ్యతిరేకించాలని తెలుగుదేశం, జనసేన, వైసీపీనీ కోరారు.దేశంలో సాయిధబలగాలు, రైల్వే ఆస్తులు తర్వాత సుమారు 9 లక్షల ఎకరాలు లక్షల కోట్ల విలువ చేసే మూడో అతిపెద్ద భూయజమాని వక్ఫ్ బోర్డు అని గుర్తుచేశారు.రాజులు మతపరమైన కార్యక్రమాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేయుట కొరకు ఇనాములుగా భూములు ఇచ్చారన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత ముస్లింల ఆస్తులను కాపాడటం కోసం 1954 వక్ఫ్ చట్టం తీసుకొచ్చారని వివరించారు. అప్పట్లో సర్వే చేసి గెజిట్ లో నమోదు చేసి ఎవరి పేరు మీద ఆస్తులు ఉన్నాయో వారికి టైటిల్ ఇచ్చారన్నారు.ప్రస్తుతం వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతమవుతున్నాయని కాపాడటానికి మరిన్ని ఎండోమెంట్ తరహాలో అధికారాలు ఇవ్వాల్సింది పోయి వక్ఫ్ బోర్డు కు ఉన్న అధికారాలను కుదించే విధంగా బిల్లు ప్రవేశ పెట్టడం వక్ఫ్ ఆస్తులను కాజేయాలనే దురుద్దేశంతోనే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును తీసుకువస్తున్నారని ఆరోపించారు.దీనికి సీఎం చంద్రబాబు నాయుడు మాజీ సీఎం జగన్, జనసేన అధ్యక్షులు, పవన్ కళ్యాణ్ బిల్లుకు మద్దతును నిరాకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా, లతీఫ్ అహ్మద్, వెంకటేశ్వర్లు, మస్తాన్ బాబు, రియాజ్, మస్తాన్, బక్షు తదితరులు పాల్గొన్నారు.

మినుము, మిరప పంటలో యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : కృషి విజ్ఞాన కేంద్రం, కందుకూరు సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ డా. జి. ప్రసాద్ బాబు మరియు వోలెటి వారిపాలెం వ్యవసాయ అధికారి హేమంత్ భరత్ కుమార్ ఆద్వర్యంలో పోకూరు గ్రామ రైతులకు మినుము మరియు మిరప నారు పెంపకంలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మినుములో అధిక దిగుబడి తీసుకోవడానికి ముందుగా పచ్చిరొట్ట పైర్లను విత్తి పొలంలో కలియాదున్నాలని, అలాగే పల్లాకు తెగులు తట్టుకుని అధిక దిగుబడినిచ్చే 904,884 వంటి నూతన రకాలను ఎంపిక చేసుకోవాలన్నారు.విత్తేముందు ఎకరాకు 100 కిలోల సింగిల్ సూపర్ ఫాస్పేట్, 20 కిలోల యూరియా వేసుకోవాలని తెలిపారు. రైజోబియం, పి.ఎస్.బి., కె.ఎస్.బి. వంటి జీవన ఎరువులను, ట్రైకోడర్మా వీరిడి, సోడోమోనస్ వంటి జీవ శిలీంద్ర నాశినులను ఎకరాకు ఒక్కొక్కటి 500 మి.లీ. చొప్పున 100 కిలోల పేడ ఎరువులో కలుపుకొని తేమ వున్నపుడు ఆఖరు దుక్కిలో వేసుకోవాలని తెలిపారు. అలాగే కిలో విత్తనానికి 5 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్. మందుతో మరియు 3 గ్రాముల కార్బండజిమ్ మందుతో విత్తనశుద్ధి చేసుకొని విత్తుకోవాలని తెలిపారు. అలాగే రసంపీల్చే పురుగుల నివారణకు విత్తిన 20 రోజులకు ఎకరాకు 20 చొప్పున పసుపు, నీలం రంగు జిగురు అట్టలు పొలంకంటే ఒకడుగు ఎత్తులో పెట్టుకోవాలని తెలిపారు. మిరప నారును ప్లాస్టిక్ ట్రేలలో కోకోపిట్ ను వానపాముల ఎరువును, ట్రైకోడర్మా విరిడే కలుపుకొని విత్తుకోవడం ద్వారా నాణ్యమైన నారు తయారవుతుందని తెలిపారు. ఎకరాకు 100 గ్రాముల సంకర రకాల విత్తనం సరిపోతుందని తెలిపారు. కిలో మిరప విత్తనానికి 8 గ్రాముల ఇమిడాక్లోప్రిడ్ 600 మందును మరియు 3 గ్రాముల మాంకోజెబ్ మందును కలుపుకొని విత్తనశుద్ధి చేసుకోవాలని సూచించారు. 1 మీటరు వెడల్పు, 15 సెంటీ మీటర్ల ఎత్తు ఉండేటట్లు ఎత్తయిన నారుమడులు చేసుకొని

మధ్యలో 30 సెం.మీ. కాలువలు తీయాలి. విత్తనంతో పాటు సెంటు నారుమడికి 80 గ్రా. ఫిప్రోనిల్ గుళికలను వాడినచో రసంపీల్చే పురుగులను నివారించవచ్చు. నారుమొలకెత్తిన 9వ, 15వ రోజు లీటరు నీటికి 3గ్రా కాపర్ ఆక్సి క్లోరైడ్ కలిపి పిచికారీ చేయాలని సూచించారు. అలాగే నారు నాటే పొలాల్లో జనము లేదా జీలుగ వంటి పచ్చిరొట్ట పైర్లను చల్లికొని పూత దశలో కలియదున్నుకోవడం ద్వారా నేలలో సేంద్రియ కర్బణం పెరిగి మిరపలో అధిక దిగుబడి తీయచ్చని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మినిము పంట సాగులో సేంద్రియ ఎరువులు, తక్కువ పురుగు మందులు వాడి వ్యవసాయ శాఖ వారి సాంకేతిక సలహా ద్వార సాగు చేసే మినుము పంట ను రైతు ఉత్పత్తి ధారల సంఘాల ద్వారా అధిక ధరతో మార్కెటింగ్ చేయబడునన్నారు.అలాగే పోకూరు గ్రామంలో వేరుశెనగ పంటను పరిశీలించారు సూక్ష్మ దాతులోపాలను గమనించి వాటి నివారణ చర్యలు తెలిపారు.ఈ కార్యక్రమలో శాస్త్రవేత్తలు డా.వెంకటేష్, డా.జ్యోతి, వివేక్, మాయాంక్, కందుకూరు సాంకేతిక వ్యవసాయ అధికారి దుర్గా, రైతు సేవా కేంద్రం లు ప్రభు, సుష్మ, రైతులు, రైతు మహిళలు పాల్గొన్నారు.

18 నుండి వెంకయ్య స్వామి ఆరాధనోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

రోడ్డుకు ఒకవైపున మాత్రమే షాపులు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసి అత్యవసర మందులతోపాటుఅంబులెన్స్ కూడాఅందుబాటులో ఉంచాల్సిందిగావైద్యాధికారులకు సూచించారు. వివిధ శాఖల అధికారులు సంయుక్తంగా, బాధ్యతాయుతంగా వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించి అశేషంగా వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిందిగా కోరారు.ఈ సమావేశంలో భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి ఆశ్రమం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బాలసుబ్రమణ్యం డిపిఓ సుష్మిత,రవాణా శాఖ అధికారి పూర్ణచంద్రరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నృత్య పాఠశాల జిల్లాకే తలమానికం

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. పది సంవత్సరాలు నిండిన విద్యార్థులు, సంగీత పాఠశాలలో విద్యనభ్యసించేందుకు అర్హులని తెలిపారు. పిల్లలలో సృజనాత్మకతను పెంపొందించగల, కలలను వెలికి తీసేందుకు ఇటువంటి కళలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. జిల్లా నలుమూలల నుంచి కళలు యందు ఆశక్తి గల పిల్లలు, పెద్దలు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. వారందరూ నాలుగు సంవత్సరాల పాటు శిక్షణ పొందాల్సి ఉందని, అనంతరం శిక్షణ ధ్రువీకరణ పత్రాలను పాఠశాల ప్రిన్సిపాల్ అందజేస్తారని తెలిపారు. ఇక్కడ సంగీత విద్యను నేర్చుకున్న, విద్యార్థులు మంచి కీర్తి ప్రతిష్టలు సాధించేలా కళాకారులుగా రూపుదిద్దుకున్నారని అన్నారు. ముఖ్యంగా నిపుణులైన సంగీత ఉపాధ్యాయుల కొరత ఉందని తెలిపారు. నేరుగా ప్రభుత్వమే ఉపాధ్యాయులను నియమించే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంగీత పాఠశాల ప్రిన్సిపాల్ చెట్లూరు జ్యోతిర్మయి, జావిద్ భాష తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు

విశాలాంధ్ర-ముత్తుకూరు :స్కూల్ మేనేజ్మెంట్ ఎన్నికలు మండలంలో గురువారం జరిగాయి. ముత్తుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ ఎజ్జు ధరణి, వైస్ చైర్మన్‌గా తాండ్ర హరికృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అధికారులు తెలిపారు. అలాగే డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల చైర్మన్గా బూదురు రమేష్, వైస్ చైర్మన్ గా నక్క రాజేశ్వర్లు ఎన్నికైనట్టు అధికారులు తెలిపారు. అలాగే మల్లూరు పంచాయతీకి చెందిన మండల పరిషత్ ప్రైమరీ పాఠశాల కమిటీకి జరిగిన ఎన్నికల్లో చైర్మన్ ఉప్పల జయలక్ష్మి, వైస్ చైర్మన్ గా పరుచూరి సుమలతలు ఏ గ్రేనులో ఎన్నుకోవడం జరిగింది. మనల్ని అన్ని పాఠశాలలకు జరిగిన విద్యా కమిటీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థులే చైర్మన్గా ఎన్నిక కావడం విశేషం. అలాగే ముత్తుకూరు ఉన్నత పాఠశాలలో జరిగిన విద్యా కమిటీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా గెలుపొందిన వారికి టిడిపి మండల కార్యదర్శి మల్లికార్జున యాదవ్, స్థానిక టిడిపి నాయకులు అక్కయ్య గారి ఏడుకొండలు, బులిగర్ల శ్రీను, సుంకర శ్రీనివాసులు, బోడి స్వామి వారి కండ్రిగ మురళి, షఫీ ఉల్లా, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మదేవం ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్ మహేష్ బాబు

విశాలాంధ్ర-ముత్తుకూరు : మండలం లోని బ్రహ్మదేవం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్గా మహేష్ బాబు ఏకగ్రీవంగాఎన్నికైనట్టు ఎన్నికల అధికారులు గురువారం ప్రకటించారు. పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, కమిటీ ఎన్నికలకు ఏకగ్రీవం చేసింది స్థానిక టిడిపి నాయకులు తమ వంతు కృషి చేయడంతో విద్యా కమిటీ ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొత్తపల్లి రమేష్ కుమార్ నూతన కమిటీని కలిసి అభినందనలు తెలిపారు .ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఆలూరు విష్ణువర్ధన్ రావు, దాసరి శ్రీనివాసులు, బొబ్బేపల్లి అంకయ్య, పిన్నప రెడ్డి దయాకర్ రెడ్డి, మారు బోయిన వెంకటరమణయ్య, ఉప్పల ప్రసాద్, షేక్ మౌలాలి, షేక్ బాబు, ఎడంపల్లి శివ, మేకల శివశంకర్, మధు, కలిగి మధుసూదన్ రెడ్డి, పల్లాల రవీంద్ర తదితరులు పాల్గొన్నారు

టీ దుకాణం ఘటనపై పోలీసు వారు సంపూర్ణ దర్యాప్తు జరపాలి - పొడపాటి చక్రి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : రాజకీయ ఒత్తిళ్లకు ఆస్కారం లేకుండా కందుకూరు పట్టణ పోలీసు శాఖ స్థానిక మునగాల కృష్ణారెడ్డి అంకమ్మ తల్లి టీ దుకాణం దగ్ధం సంఘటన పై సంపూర్ణ దర్యాప్తు జరపాలని కందుకూరు నియోజకవర్గ జై భారత్ నేషనల్ పార్టీ ఇంచార్జి పొడపాటి చక్రి డిమాండ్ చేశారు.ఇలాంటి చర్యలను ఉపేక్షిస్తే భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని సంఘటనలు పునరావృతం అయ్యే అవకాశం ఉంటుందని చక్రి పేర్కొన్నారు. నేరస్తులకు కఠిన శిక్ష పడేలా చూడాలని చక్రి పోలీసులను కోరారు.

స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు

విశాలాంధ్ర-ముత్తుకూరు : స్కూల్ మేనేజ్మెంట్ ఎన్నికలు మండలంలో గురువారం జరిగాయి. ముత్తుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ ఎజ్జు ధరణి, వైస్ చైర్మన్ గా తాండ్ర హరికృష్ణ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అధికారులు తెలిపారు. అలాగే డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల చైర్మన్గా బూదురు రమేష్, వైస్ చైర్మన్ గా నక్క రాజేశ్వర్లు ఎన్నికైనట్టు అధికారులు తెలిపారు. అలాగే మల్లూరు పంచాయతీకి చెందిన మండల పరిషత్ ప్రైమరీ పాఠశాల కమిటీకి జరిగిన ఎన్నికల్లో చైర్మన్ ఉప్పల జయలక్ష్మి, వైస్ చైర్మన్ గా పరుచూరి సుమలతలు ఏ గ్రేనులో ఎన్నుకోవడం జరిగింది.

వక్ఫ్ బిల్లుకు ఎంపిలు వ్యతిరేకంగా ఓటు వేయాలి - రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల పిలుపు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశ పెట్టిన వక్ఫ్ బోర్డు బిల్లుకు రాష్ట్రంలో ఉన్న ఎంపీలు వ్యతిరేకంగా ఓటు వేయాలని గురువారం ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మైనారిటీ ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. నెల్లూరు నగరంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు చట్ట సవరణలు బలోపేతానికి కాదని మరింత బలహీన పరచడానికే ఈ చట్టసవరణలను ప్రవేశపెడుతున్నారన్నారు. చట్ట సవరణ వలన బడా బాబులకు వక్ఫ్ భూములు కట్టపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని అందువలన ఈ బిల్లును అన్ని రాజకీయ పక్షాలు వ్యతిరేకించాలన్నారు. మైనారిటీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జియావుల్ హాక్ మాట్లాడుతూ రాష్ట్రంలో వక్ఫ్ భూములు ఇప్పటికే వేల ఎకరాలు అన్యాక్రాంతమయ్యాయని ప్రభుత్వాలు వక్ఫ్ బోర్డు ను బలోపేతం చేయాల్సింది పోయి బలహీనపరిచేందుకు మైనారిటీలను ఆర్థిక ఎదుగుదలకు అడ్డుపడుతున్నారని అన్ని రాజకీయ పార్టీలు ఈ బిళ్ళును అడ్డుకోవాలన్నారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నరసింహ మాట్లాడుతూ మైనారిటీల ఆర్థికంగా వెనుకబాటుకు గురిచేసే విధంగా బిజెపి పాలన ఉందని ప్రతి ఒక్కరు బిజెపి విధానాలను ఖండించాలన్నారు. ఐద్వా నగర కార్యదర్శి మాట్లాడుతూ బిజెపి విధానాల వల్ల దేశంలో అన్ని వర్గాల వారు ఇబ్బందులకు గురవుతున్నారని బిజెపి చేసే విధానాలను తిప్పి కొట్టాలన్నారు. ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్ అజీజ్ మాట్లాడుతూ మైనారిటీల స్కాలర్షిప్లు, త్రిబుల్ తలాక్, ఆర్టికల్ 370, ఇప్పుడు వక్ఫ్ చట్ట సవరణలు ఇవన్నీ మైనార్టీల రక్షణ కోసం కాదన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ప్రసాద్ మాట్లాడుతూ అన్ని రంగాలను, అన్ని వర్గాల వారిని నాశనం చేస్తున్న ప్రభుత్వం ఏదైనా ఉంటే అది బిజెపి ప్రభుత్వమేనని దానికి తోడుగా రాష్ట్ర ప్రభుత్వం కూడా మద్దతుగా నిలుస్తుందని వక్ఫ్ బోర్డు విషయంలో మైనారిటీలకు మైనారిటీ ఆస్తులకు అందరం కలిసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో లాయర్ హామీదా, మహబూబ్ బాషా, ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్, షేక్ జానీ బాషా, షేక్ మునీర్, షేక్ నజీర్ భాష, షేక్ జానీ బాషా, షేక్ సమీవుల్లా, డివైఎఫ్ఐ సభ్యులు శేఖర్, గణేష్ నగర అధ్యక్షురాలు సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత ముగిసిన పాఠశాల కమిటీ ఎన్నికలు

విశాలాంధ్ర-సీతారామపురం : సీతారాంపురం మండలం ప్రభుత్వ పాఠశాల కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినవి మండలంలో 40 ప్రభుత్వ పాఠశాలకి గురువారం పాఠశాల కమిటీలు జరిగిన ఎన్నికలు ఎక్కువ శాతం ఏకగ్రీవంగా జరిగాయి సీతారాంపురం ఏపీ మోడల్ స్కూల్ చైర్మన్ గా నారిశెట్టి అల్లూరయ్య సీతారాంపురం జడ్పీ హైస్కూల్ కి తోట ఏడుకొండలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు సీతారాంపురం నాలుగు జడ్పీ హైస్కూల్ కి ఓ కస్తూరిబా స్కూలు ఏపీ మోడల్ స్కూల్ ప్రాథమిక పాఠశాలలకు ప్రశాంతంగా ఎన్నికలు ముగిశాయి.

పాఠశాలల్లో విద్యాకమిటీ చైర్మన్‌ల ఎన్నికలు

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మండలంలోని పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు కమిటీ చెర్మన్ ఎన్నికలలో మండలంలోని వేపినాపి పంచాయతీ పరిధిలోని రామదేవిపల్లి గ్రామంలో రాపూరు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు దందోలు వెంకటేశ్వ ర రెడ్డి ఆశీస్సులతో,క్లస్టర్ -4 ఇంచా ర్జి మరియు తిరుపతి పార్లమెంటు అధికార ప్రతినిధి నువ్వుల శివరా మకృష్ణ ఆదేశాలతో మండల ప్రధా న కార్యదర్శి తూమాటి పెంచలయ్య సమక్షంలో పాఠశాల చెర్మన్ గామేకా బాగ్యమ్మ గెలుపొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఏర్పాటులో చైర్మన్‌గా ఓర్సు మమత

విశాలాంధ్ర-కొండాపురం : కొండాపురం మండలం సాయి పేట పంచాయతీ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన కమిటీ ఏర్పాటు జరిగినది ఓర్సు మమత చైర్మన్. వైస్ చైర్మన్ సంఖ్యా మాధవి మహిళ కోఆప్షన్ సభ్యురాలు మచ్చ స్రవంతి ఎన్నుకోవడం జరిగినది పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలుగుదేశం పార్టీ నాయకులు వల్లూరు వెంకటేశ్వర్లు న్యూ సంఘాల అధ్యక్షులు గంట లక్ష్మి నరసింహనాయుడు మత్స్యకార సొసైటీ అధ్యక్షులు జయం పుకనకయ్య ఇర్లమహేశ్వరరావు గంటా శ్రీను నూతన కమిటీని ఏర్పాటు చేయడానికి కృషి చేశారు. అలాగే మండల పరిధిలోని గానుగ పెంట పంచాయతీ లో పెరికి పాలెం, గానుగ పెంట స్కూల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే స్థానిక మోడల్ స్కూల్లో స్కూల్ కమిటీ చైర్మన్గా భీమవరపు లక్ష్మీదేవి అలాగే స్థానిక కస్తూర్బా విద్యాలయంలో చైర్మన్గా ఎం శ్రీవాణి ఎన్నుకున్నారు.

విద్యాకమిటీ ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ హవా

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలంలో గురువారం నిర్వహించిన విద్యాకమిటీ ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ మద్దతుదారులు హవాచాటారు. మండలంలోని 57 పాఠశాలలకు గాను, 56పాఠశాలల్లోవిద్యాకమిటి ఎన్నికలునిర్వహించగా తెలుగుదేశం పార్టీ 55, బిజెపిఒకటి కైవసంచేసుకున్నాయి. మండలంలోని బోగోలుమెయిన్, ఎంపీపీఎస్ పాతబిట్రగుంట పాఠశాలలలో ఎన్నికలు నిర్వహించగా మిగిలిన 54 పాఠశాలలలో ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. సిద్ధవరం ఎస్సీ పాఠశాలలో ఎన్నికవాయిదా పడిందని, శుక్రవారం దానినికూడా పూర్తిచేస్తామని మండల విద్యాశాఖఅధికారి జయమ్మ తెలిపారు. మండలంలోని కొన్ని సమస్యాత్మక పాఠశాలలకు పోలీసు బందోబస్తు ఏర్పాటుచేసినప్పటికీ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎన్నికలుసజావుగా జరిగాయ న్నారు.

ప్రశాంతంగా జరిగిన ఎస్ఎంసి ఎన్నికలు

విశాలాంధ్ర-అనంతసాగరం : అనంతసాగరం మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన ఎస్ఎంసి ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని మండల విద్యాధికారులు జానకిరామ్, కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మండలంలోని 70 పాఠశాలలో గాను 68 పాఠశాలలో ఎస్ఎంసి ఎన్నికలు జరిగాయని రేవూరు ఉన్నత పాఠశాలలో, పాత దేవరాయపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఎస్ఎంసి ఎన్నికలు జరగలేదని తెలిపారు.

విద్యా కమిటీ ఎన్నికల్లో...చైర్మెన్ రాధమ్మా, వైస్ చైర్మెన్ ఖలీల్ ఎన్నిక

విశాలాంధ్ర -అనంతసాగరం : అనంతసాగరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన విద్యా కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. మొత్తం 24 మంది సభ్యుల్లో 19 మంది సభ్యులు ఆర్ రాధమ్మకు మద్దతూ తెలుపడంతో విద్యా కమిటీ చైర్మన్గా ఆర్ రాధమ్మ, వైస్ చైర్మన్ ఖలీల్ ను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు , పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక మండల బిజెపి కూటమి నాయకులు మాట్లాడుతూ పేరెంట్స్ విద్యా కమిటీ ఎన్నికల్లో గెలుపొందిన చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్‌కు అభినందనలు తెలిపారు.

దస్తావేజు పోయినది

నెల్లూరు సిటి, స్టోన్ హౌస్ పేట, పప్పుల స్ట్రీట్, డోరు నెం.6-213రు కాపురస్తులు లేటు **ఉద్దండి శ్రీనివాసులు** గారి భార్య **ఉద్దండి సుజాత (సెల్: 99638 26790).** నా భర్త **ఉద్దండి శ్రీనివాసులు** పేరిట నెల్లూరు జిల్లా, గూడూరు మండలం, వరిగొండ డి.నెం. **768/బి3, 767,** ఎల్‌పి నెం. **195/2007, ప్లాటు** నెం.**13,14,15** నందలి **822.221** చదరపు గజముల స్థలము యొక్క విక్రయ **దస్తావేజు** నెం. **2039/2013** ఒరిజినల్‌ను **డి.04-08-2024**న నెల్లూరు సిటిలోని నెల్లూరు సబ్ రిజిస్ట్రారు ఆఫీసు వద్ద జిరాక్సు తీయించుకొని యింటికి వెళ్లుచుండగా పోగొట్టుకున్నాను. ఎవరికైనా సదరు దస్తావేజు దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

రాపూరు మండలంలో విజయవంతంగా ఎస్ఎంసి ఎన్నికలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని పాఠశాలలో ఎస్ఎంసి ఎన్నికలు గురువారం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి. ప్రభుత్వ ఆదేశాలతో రాపూరు మండల విద్యాశాఖ అధికారలు గుండవోలు శ్రీనివాసులు, జిల్లాలోని బాష సూచనల మేరకు ఎన్నికలు విజయవంతంగా నిర్వహించారు. మండలంలోని సిద్ధవరం గ్రామం మండలప్రజా పరిషత్ మెయిన్ ప్రాథమిక పాఠశాలలో ఎన్నికలు పాఠశాల ప్రధానోపా ధ్యాయుని సయ్యద్ షకీలా ఆధ్వర్యంలో సిద్దవరం సచివాలయం అగ్రికల్చర్ అసిస్టెంట్ డి. తిరుమల తేజ పర్యవేక్షణలో తల్లిదండ్రులు చైర్ పర్సన్‌గా ఈ.ప్రసన్న, వైస్ చైర్ పర్సన్‌గా జె.అనిత,సభ్యులుగా ఈ. వెంకటాద్రి, ఎ.రాధిక,కె.లక్ష్మమ్మ, ఎం. కీర్తి చంద్రిక, ఎం, శివకృష్ణ పి.రాజేశ్వరి, పి.శ్రీలక్ష్మి, ఎస్.ఈశ్వరమ్మ వై.రమణమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఎక్స్ అఫీషియో సభ్యులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుని సయ్యద్ షకిలా, మండల విద్యాశాఖ అధికారిచే ప్రతిపాదించిన పాఠశాల సహా ఉపాధ్యాయులు ఎస్.కె.యం.గౌస్ మొహిద్దిన్, వార్డు సభ్యులు ఎం.హైమావతి, అంగన్వాడీ కార్యకర్త రమకోటి, ఆరోగ్య కార్యకర్త సిహెచ్.రజిని, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కె.సుమతి, కో ఆప్షన్ సభ్యులుగా మనోహర్ రెడ్డి, ముని ప్రసాద్‌లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికైన వారిచే ప్రధానోపాధ్యాయిని షకీలా ప్రమాణ స్వీకారం చేయించారు. బండేపల్లి మెయిన్ పాఠశాల ఎస్ఎంసి చైర్ పర్సన్‌గా బెల్లంకొండ అనిత, వైస్ చైర్ పర్సన్‌గా షేక్. రేష్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధానోపాధ్యాయులు జి.పెంచల నరసయ్య ఆధ్వర్యంలో సచివాలయం సర్వేయర్ కోటేశ్వరరావు పర్యవేక్షణలో ఎన్నికలు విజయవంతంగా జరిగాయి.

ఎస్ఎంసి చైర్మన్ కుతారి రమేష్

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : కందుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు సూచనల మేరకు వలేటి వారిపాలెం మండలం అంక భూపాలపురంలో ఎస్ఎంసి ఎన్నికల్లో భాగంగా సీనియర్ అడ్వకేట్ పెగడ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నూతన ఎస్ఎం సి చైర్మన్గా కుతారీ రమేష్, వైస్ చైర్మన్గా మంగమూరి సరోజి నీ గారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పోలినేని చెరువు వైసిపి ఎంపీటీసీ వల్లేటివారిపాలెం వైస్ ఎంపీపీ యనమల వరమ్మ, యువ నాయకుడు పెగడ మోహన్ కుమార్ చెంచు శ్రీనివాసులు మంగి సురేష్ బత్తుల సైదులు పగడా బలరామయ్య పెగడ రమణయ్య బక్కమంతల హరికృష్ణ బక్కమంతల మాల్యాద్రి పంది లక్ష్మీనారాయణ దోసకాయలపాటి మాలకొండయ్య నరసింహం, హెచ్ఎం మాలిని, ఉపాధ్యాయులు అంక భూపాలపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

వైసిపి నేత కుమార్తె వివాహ మహోత్సవంలో నెదురుమల్లి

విశాలాంధ్ర-రాపూరు: మండలంలోని పెంచలకోన క్షేత్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ్ మండపంలో వెలుగోను గ్రామపంచాయతీ స్థానికులు వైసీపి నాయకులు గడ్డం వెంకటరమణ రెడ్డి కుమార్తె వివాహ వేడుకలకు గురువారం జరిగాయి. తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షులు నేదురుమల్లి రాం కుమార్ రెడ్డి,ఉమ్మడి నెల్లూరు జిల్లా ఎంఎల్సి మెరిగ మొరళీధర్, రాపూరు వైసిపీ సీనీయర్ నాయకులు రాపూరు పంచాయతీ ఉప సర్పంచ్ బత్తిన పట్టాభి రామి రెడ్డి,పెంచల కోన పాలకవర్గ మాజీ చెర్మన్ నెల్లూరు రవీంద్రారెడ్డి, మండల వైసిపి నేతలు కళ్యాణ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

వైసిపి నాయకుడు లీలామోహన్ రెడ్డి అంత్యక్రియల్లో నేదురుమల్లి

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండల పెనుబర్తి సీనియర్ వైసిపి మండల నాయకుని అంత్యక్రియలకు పలువురు వెళ్లారు. వైసిపి తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురు రాంకమార్ రెడ్డి,ఉమ్మడి నెల్లూరు జిల్లా ఎంఎల్సి మేరిగ మొరళీధర్, మాజీ ఎఎంసి చెర్మన్ పాప కన్ను మధుసూదన్ రెడ్డి,రాపూరు స్థానికులు వైఎస్ ఆర్ సిపి ప్రముఖులు,మెజర్ పంచాయతీ ఉపసర్పంచ్ బత్తిన పట్టాభి రామి రెడ్డి,పెంచలకోన పాలకవర్గ మాజీ చెర్మన్ నెల్లూరు రవీంద్రారెడ్డి. నాయకులతో ఇంటికి వెళ్ళి పార్ధివ దేహనికి పూలమాలలు వేసి నివాళులర్పించి.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

విద్యా కమిటీ చైర్మన్‌గా బండికట్టు రవీంద్రబాబు

విశాలాంధ్ర -మనుబోలు : స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల మనుబోలులో గురు వారం పాఠశాలలో పాంశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు పాఠశాల ప్రధానోపాధ్యా యులు కె. డేవిడ్ అధ్యక్షతన నిర్వహించారు. మూడవ తరగతి నుండి పదవ తరగతి వరకు గల క్లాసుల నుండి ఒక్కొక్క తరగతి నుండి ముగ్గురు సభ్యులను ఎన్నుకున్నారు. ఈ 24 మందిలో ఒకరిని చైర్మన్ గాను మరొకరిని వైస్ చైర్మన్ ఎన్నుకున్నారు. కోఆప్షన్ మెంబర్ల ఎన్నిక చేశారు. చైర్మన్‌గా బండి కట్టు రవీంద్రబాబు వైస్ చైర్మన్- సిహెచ్ మమత కో అప్టేట్ సభ్యులు- కలికి రమేష్ రెడ్డి రావుల జితేంద్ర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా స్థానిక మనుబోలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినం దనలు తెలిపారు.

పన్నుల వసూళ్లకు స్పెషల్ డ్రైవ్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో పన్ను బకాయిల వసూళ్లకు స్పెషల్ డ్రైవ్ ప్రారంభించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ సూర్య తేజ పన్ను బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించారు. పలు దఫాలుగా నగరపాలక సంస్థ రెవెన్యూ విభాగం ఆర్ఐలు ఆర్వోలు వార్డ్ అడ్మిన్లతో సమావేశాలు నిర్వహించిన కమిషనర్ పన్ను బకాయిల వసూళ్లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం నగరంలోని సంతపేట, జాకీర్ హుస్సేన్ నగర్, కిసాన్ నగర్ తదితర ప్రాంతాల్లో ఆర్ వో శ్రీనివాసులు, ఆర్ ఐ అజయ్, వార్డ్ అడ్మిన్ కామాక్షి ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పన్ను బకాయిలను వసూలు చేశారు. అదేవిధంగా ఆర్ ఐ పెంచలయ్య ఆధ్వర్యంలో ని రాంజీ నగర్, పద్మావతి నగర్, బాలాజీ నగర్, జగదీష్ నగర్ ప్రాంతాల్లో పన్నుల వసూళ్లకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో అత్యధికంగా ఒక్కరోజే 5 లక్షల రూపాయల మేర పనులు వసూలు చేసినట్లు తెలుస్తోంది. నగరమంతా పన్నుల వసూలు నెల్లూరు నగరపాలక సంస్థ కదిలింది. మొండి బకాయి దారులపై నగరపాలక సంస్థ అధికారులు కొరడా ఝుళిపించేందుకు సిద్ధమవుతున్నారు. మొండి బకాయి దారుల కొళాయి కనెక్షన్లు తొలగిస్తామని నగరపాలక సంస్థ రెవిన్యూ అధికారులు చెబుతున్నారు.

మడమనూరు విద్యా కమిటీ ఎన్నికల్లో టిడిపి హవా

టిడిపి నేత నూనెల లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఐదు స్కూల్లో ఏకగ్రీవం

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలంలోని మడమనూరు ఐదు ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగుదేశం పార్టీ విద్యా కమిటీ చైర్మన్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఐదు ప్రభుత్వ పాఠశాలలో తెలుగుదేశం పార్టీ ప్రతిపాదించిన అభ్యర్థులు చైర్మన్లు ఉపాధ్యక్షులుగా ఎన్నిక కావడం విశేషం. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడం మరో విశేషం. మడమనూరు టీడీపీ నేత తిరుపతి పార్లమెంటు అధికార ప్రతినిధి.నూనె లక్ష్మయ్య ఆధ్వర్యంలో.మడమనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్గా గుమ్మ సురేష్, ఉపాధ్యక్షులుగా తురక లావణ్య, ఎంపీస్కూల్ చైర్మన్గా తురక సీనయ్య, వైస్ చైర్మన్ గా నల్లబలుపు పుష్ప. చైర్మన్ పాలెం పాటి వజ్రా,.వైస్ చైర్మన్ చనగల జయలక్ష్మి, కాలనీలో చైర్మన్గాబైరపోగు. ప్రతాప్ వైస్ చైర్మన్ గానెల్లూరు రజిత.పడమనూరు పంచాయతీలోని పర్లపాడు గ్రామంలో చైర్మన్గా గొలగమూడి వెంకటేశ్వర్లు ,వైఎస్ చైర్మన్గా గొలగమూడి సుజాతను ,ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మడమనూరు టిడిపి నాయకులు బీసీ నేత ఉడత విజయ్ కుమార్. ఉప సర్పంచ్ చెమిర్తి. సుధీర్. టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు తురక తిరుపయ్య. చేనేత సంఘ అధ్యక్షులు పముజుల నాగరాజు జిన్నా సర్వేపల్లి నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ తురక వెంకటేశ్వర్లు. టీడీపీ గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి ఇరగరాజు శ్రీనివాసులు. పార్టీ కార్యదర్శి నవీన్. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యా కమిటీ చైర్మన్‌గా మంజులక్ష్మి

విశాలాంధ్ర- మను బోలు : మండలం చెర్లోపల్లిలో గురు వారం నిర్వహించిన విద్యా కమిటీ ఎన్నికల ప్రాథమిక పాఠశాల విద్యా కమిటీ చైర్మన్‌గా జోగి మంజులక్షి వైస్ చైర్మన్‌గా ఏలూరు చందు ప్రియా నియమించారు. ఈ కార్యక్రమంలో చెర్లోపల్లి టిడిపి నాయకులు కలికి వేణుగోపాల్ రెడ్డి మండల యూత్ అధ్యక్షులు పొన్నూరు అశోక్ అదేవిధంగా నాయకులు కుమ్మూరు నవీన్ సుమన్ తేజ, రాజవరపు అమర్నాథ్, అల్లూరి వెంకట రమణయ్య ఎం తేజ,సురేష్ బాబు, పి నాని చిల్లకూరునరసింహులు, అనిల్, భాస్కర్ రెడ్డి,నారారామశేషయ్య, బోతాటి, ఎం వినోద్ నరసిం హులు ఏలూరు ప్రతాప్ పాల్గొన్నారు.

తహశిల్దార్‌ను కలిసిన మండల మాజీ తెలుగు యువత అధ్యక్షుడు

విశాలాంధ్ర-కొండాపురం :మండల కేంద్రంలో కొండాపురం తాసిల్దార్ సుందరమ్మను కొండాపురం మండల మాజీ తెలుగు యువత అధ్యక్షుడు జాగర్లమూడి శ్రీనివాసులు మాజీ సర్పంచ్ మంచాల ఏడుకొండలు గానగ పెంట పంచాయతీ కొల్లా రామకృష్ణ పోలినేని మాల్యాద్రి తెలుగు టిడిపి పార్టీ నాయకులు కిలారి నరేంద్ర ఆమెను మర్యాదపరంగా కలిసి సత్కరించారు.

తహసీల్దార్‌కు రాపూరు సర్పంచ్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండల నూతన తహసీల్దార్‌గా శ్యాం సుందర్ రాజా బాధ్యతలు స్వీకరించారు. రాపూరు సర్పంచ్ భూపతి జయమ్మ,అతని భర్త భూపతి జయరామ య్య, రాష్ట్ర టిడిపి ఎస్సి సెల్ కార్యనిర్వహకకార్యదర్శి, మాజీ సర్పంచ్ పచ్చిగళ్ల రత్నయ్య మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.

విద్యా కమిటీ చైర్మన్‌గా గంటా కౌసల్య

విశాలాంధ్ర-లింగసముద్రం : మండల పరిధిలోని అంగిరేకులపాడు గ్రామంలో ప్రభుత్వ పాఠశాల కమిటీ చైర్మన్ గా గంటా కౌసల్య ఎన్నికయ్యారు మాజీ సర్పంచ్ టిడిపి సీనియర్ నాయకులు ముప్పరాజు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం జరిగాయి సందర్భంగా గంటా కౌసల్య చైర్మన్గా వైస్ చైర్మన్గా గల్లా శ్రీహరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన పంచాయతీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

విద్యా కమిటీ చైర్మన్‌గా దారి బోయిన రమాదేవి

విశాలాంధ్ర- లింగసముద్రం : కందుకూరు నియోజక వర్గం ఎంఎల్ఏ ఇంటూరి నాగేశ్వరరావు సూచనలు మేరకు లింగ సముద్రం మండలం పరిధిలోని పెద్దపవని గ్రామంలో జరిగిన ఎస్ఎంసి ఎలక్షన్‌లో గ్రామ పార్టీ అద్యక్షులు "గొర్రె పాటి సాంబయ్య" ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగినాయి. ఇందులో భాగంగా పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ నాయబ్, పార్టీ నాయకులు షేక్ రఫీ, రామిసెట్టి మలకొండయ్య, కరిముల్ల, తెలుగుదేశం, జనసేన నాయకులు పాల్గొన్నారు. ఛైర్మెన్ దారిబోయిన రమాదేవి, వైస్ చైర్మన్ బొగ్గవరపు నారాయణరావులు ఎన్నికయ్యారు.

తాహసిల్దార్‌ను కలిసిన ఎమ్మార్పీఎస్ నేతలు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు తాహసిల్దార్గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన శ్యామ్ సుందర్ రాజును గురువారం రాపూరు మండల ఎంఆర్పిఎస్ నేతలు రాపూరు,సైదాపురం, కలువాయి మండలాల ఎం ఎస్ పి ఇంచార్జీ చింత గుంట అంకయ్య మా దిగ,మండల నాయకులతో కలిసి శాలువా తో పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవల దక్కిలిగురుకుల పాఠశాలలో ఐదవ తరగతి చదువుతూ జ్వరం వచ్చి మృతి చెందిన అడస నపల్లి సరీన యెక్క కుటుంబానికి రెండు ఎకరాల సాగు భూమి, 30 అంకణాల ఇంటి ప్లాటు మంజూరు చేయాలని తాసిల్దారుని కోరారు. ఈకార్యక్రమంలో ఎంఆర్పిఎస్ నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.

వివాహవేడుకల్లో ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర - నెల్లూరు : కావలి నియోజకవర్గం లో జరిగిన పలు వివాహ కార్యక్రమాల్లో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి గురువారం పాల్గొన్నారు. కావలి పట్టణంలోని దొడ్ల మనోహర్ - నారాయణ కల్యాణ మండపంలో జరిగిన ఏలూరు వెంకట కృష్ణయ్య - హోజరతమ్మ దంపతుల కుమారుడు తరుణ్ కుమార్ వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.కావలి పట్టణంలోని షాదీ మంజిల్ లో జరిగిన చీకటి బాబురావు - కేశమ్మ దంపతుల కుమారుడు కళ్యాణ్ వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతనవధూవరులను ఎమ్మెల్యే ఆశీర్వదించారు.కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామంలో జరిగిన మేదరమెట్ల శ్రీనివాసులు రెడ్డి - వాసంతి దంపతుల కుమారుడు భాను ప్రతాప్ రెడ్డి గంధపునలుగు కార్యక్రమంలో పాల్గొనివరుడిని ఆశీర్వదించారు.

ఉదయ్ నియోజకవర్గం ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు కృతజ్ఞతలు

విశాలాంధ్ర-కొండాపురం: నేటి ఉదయం ఉదయగిరి డిపోకు సంబంధించిన బస్సు ఉదయగిరి నుండి దుత్తలూరు, వింజమూరు, గొట్టిగుండాల పాలెం మీదుగా తూర్పు యర్రబల్లి వరకు నడుపు తున్నట్లుగా ఉదయగిరి డిపో మేనేజర్ తెలిపినట్లు గొట్టిగుండాల పాలెం సర్పంచ్ కోవి మాల్యాద్రి తెలియజేశారు.గత ఆదివారం గొట్టిగుండాల పాలెం సర్పంచ్ కోవి మాల్యాద్రి ,ఉప్పలూరు సర్పంచ్ వలేటి కొండలరావు స్థానిక తెలుగు దేశం పార్టీ నాయకులు కలిసి ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బస్సు గురించి ఎమ్మెల్యే ని అడుగగా వెంటనే స్పందించి డిపో మేనేజర్‌కి ఫోన్ చేసి బస్సును మంజూరు చేయించినట్లు సర్పంచ్ కోవి మాల్యాద్రి తెలియజేశారు.అడగంగానే బస్సు మంజూరు చేశారని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కి గొట్టి గుండాల,గొట్టిగుండాల పాలెం,ఉప్పలూరు, చింతలదేవి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోండి -ఏఐవైఎఫ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఆజాద్ సెంటర్‌లో ఏఐవైఎఫ్ జిల్లా ఆఫీస్‌లో జిల్లా కన్వీనర్ షేక్ మున్న విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ రేపు విచ్చేస్తున్న సందర్భంగా ముందుగా అభినందలు తెలుపుతూ జిల్లాలోగవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ల నిర్లక్ష్యాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. జరుగుతున్న పరిణామాల్ని నెల్లూరు జిల్లాలో బుచ్చిరెడ్డిపాలెం ఓ గవర్నమెంట్ హాస్పిటల్ ఒక వ్యక్తి ఆరోగ్యస్థితి బాగా లేక వెళ్లి గవర్నమెంట్ హాస్పిటల్లో అడ్మిట్ అయితే నాలుగు రోజులు వరకు గవర్నమెంట్ డాక్టర్ రాక ఆ పేషెంట్‌ను అక్కడున్న నర్సులు కంపోడర్లు ట్రీట్మెంట్ చేశారన్నారు. ఒక గవర్నమెంట్ డాక్టర్ వీళ్లు గవర్నమెంట్ శాలరీలు తీసుకోవడానికి గవర్నమెంట్ డాక్టర్‌గా పని చేస్తూ బయటకి చాలా ఇస్తూ బయటికి వస్తే మా క్లినిక్ లో చూపించు అని పబ్లిక్ సిటీ చేసుకోవడం వల్ల డాక్టర్ పైన ప్రజలకు నమ్మకం పోతుందన్నారు. అదేవిధంగా నెల్లూరు జిజిహెచ్ హాస్పిటల్లో జరిగిన పరిణాలపై కూడా స్పందించాలని బయోమెట్రిక్ మెడికల్ పేస్టును అక్కడున్న వేస్ట్ కొరకు ఉన్న రూములను అక్కడ స్టాప్ వాడుకుంటూ ఆ వేస్ట్ ని బహిరంగ ప్రదర్శనలో వేసి కాల్చుతున్నారన్నారు. దాన్ని అడ్డుకొని ఈ విధంగా చేయడం సరికాదని చెప్పిన తర్వాత కూడా కలెక్టర్ స్పందించారు. కలెక్టర్ ఆదేశాన్ని కూడా వీళ్లు పట్టించుకోకుండా మున్సిపల్ వాహనంలో ఆ వేస్టేజ్ నవాపేటలో ఉన్న డబ్బింగ్ యాడ్లో వేయడం ఆ వాసనకి ప్రజలు అనారోగ్య కారణంగా దీనికి పొల్యూషన్ బోర్డు ఆఫీసుల్లో కూడా స్పందించలేదు కాబట్టి మీరైనా దయతెల్సి దీనిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు గౌస్ బాషా షాకీర్ మస్తాన్ వెంకటేశ్వర్లు బాబన్న తదితరులు పాల్గొన్నారు

తహాశీల్దార్‌ను కలిసిన వెంకన్నపాలెం టిడిపి నేతలు

విశాలాంధ్ర -మనుబోలు : మనుబోలు తహసిల్దార్ సిహెచ్ సుబ్బయ్యను వెంకన్నపాలెం టిడిపి నాయకులు గురువారం కలసి శాలువా బొకే పూల మాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు రెవెన్యూ విషయాలపై చర్చించారు. తాహసిల్దార్ స్పందించి గ్రామ రెవెన్యూ సమస్యలను పరిశీలించి పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడపాల శివకుమార్ రెడ్డి ,శేఖర్ నాయుడు, హరిరెడ్డి, వెంకటరమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

బోగోలు పంచాయితీ అభివృద్ధికి ప్రణాళికలు

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలపరిషత్ కార్యాలయం సమావేశం మందిరంలో గురువారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి చేవూరుశ్రీదేవి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీఅభివృద్ధి ప్రణాళికలపై శిక్షణా తరగతులు నిర్వహించడంజరిగింది. కార్యక్రమంలో ముందుగా గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాలలువేసి నివాళులర్పించారు. మూడు రోజులపాటునిర్వహించే ఈరీఫ్రెషింగ్ కార్యక్రమానికి రాష్ట్రపరిశీలకులురాజ్యలక్ష్మి హాజరై గ్రామపంచాయతీలలో చేపట్టబోవు అభివృద్ధిపై ప్రణాళికలు సిద్ధంచేసు కోవాలన్నారు. పారిశుద్ధ్యంపై దృష్టిసారించి, వీధి దీపాల నిర్వహణ సక్రమంగా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చెత్తనుండి సంపద తయారీకేంద్రాల నందు క్షేత్రస్థాయిలో శిక్షణకార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పై కార్యక్రమంలోపరిపాలనాఅధికారి ఆర్ గోవిందరావు, అన్ని పంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ సహాయకులు, గ్రీన్ అంబాసిడర్లు తదితరులు పాల్గొన్నారు.

అక్కంపేట విద్యా కమిటీ ఎన్నికలు గందరగోళం.!

విశాలాంధ్ర -మనుబోలు: మండల పరిధిలోని అక్కంపేట హైస్కూల్‌కు జరిగిన విద్యా కమిటీ ఎన్నికలు గురువారం రసాభాసగా జరగడంతో చైర్మన్ ఉప చైర్మన్ ఎన్నికలను నిలిపి వేశారు. విద్యా కమిటీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని అక్కంపేట గ్రామంలోని నారపరెడ్డి సీతారామిరెడ్డి ఉన్నత పాఠశాలలో విద్యా కమిటి ఎన్నికలు నిర్వహించారు. ఈ పాఠశాలలో మూడో తరగతి నుంచి పదవ తరగతి వరకు మొత్తం 8తరగతులకు సంబంధించి అన్ని తరగతులలో ప్రతి తరగతికి సంబంధించి ముగ్గురు సభ్యులు విద్యా కమిటీలు సభ్యులుగా ఏకాభిప్రాయం ఎంపిక చేశారు. అటు తర్వాత జరగాల్సిన విద్య కమిటీ చైర్మన్,ఉప చైర్మన్ ఎన్నికల జరుగుతున్న సమయంలో గ్రామంలోని ఇరువర్గాలు ఒకరిపై ఒకరు అరుపులు కేకలు వేసుకోవడంతో పాఠశాలలో ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. అధికారపార్టీ నాయకులు ఎన్నిక నిలుపుదల చేయాలని పట్టు బట్టడం, మరోవైపు జిల్లా కాంగ్రెస్ నాయకులు నారపరెడ్డి కిరణ్ రెడ్డితోపాటు నూతంగా ఎన్నికైన విద్యాకమిటి సభ్యులు ఎన్నికలు నిర్వహించాలంటూ పట్టు బట్టారు. ఈ ఎన్నిక నిర్వహిస్తున్న ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు జీవ దయామని తనకు ఆరోగ్యం సహకరించడం లేదని, మరో ఉపాధ్యాయులు ఎన్నిక నిర్వహిస్తారని సభ్యులకు తెలపడంతో వారందరు ఒప్పుకుని సంతకాలు పెట్టించుకున్నారు. ఈ ఏర్పాట్లు ముగిసిన తరువాత మళ్ళీ ఎన్నిక వాయిదా వేస్తున్నట్లు ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు జీవ దాయామని ప్రకటించడంతో నూతంగా ఎన్నికైన విద్యాకమిటి సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా పలువురు కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ విద్యాకమిటి ఎన్నికల్లో రాజకీయ పార్టీలు జోక్యం.చేసుకోవడం సబబుకాదన్నారు. అధికార పార్టీ నాయకులు ఎన్నికలు నిలుపుదల చేసారంటూ శాపనార్థాలు పెట్టారు. ఎన్నికలు జరుగుతున్నాయని తల్లిదండ్రులు రావాలంటూ తమ పిల్లలతో చెప్పడంతో వచ్చామని, భోజనం కూడా చేయలేదని, ఎన్నికలు నిర్వహిస్తామంటూ చివరికి ఎన్నికలు నిలుపుదల చేయడం ఎంతవరకు న్యాయమంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ నాటకీయ పరిణామాల్లో ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు జీవ దాయామని సొమ్మసిల్లి పడిపోవడంతో హుటాహుటిన 108 అంబులెన్స్ పిలిపించి చికిత్స నిమిత్తం నెల్లూరు తరలించారు.

విద్యాకమిటి ఎన్నిక నిలుపుదల అన్యాయం :అక్కంపేట ఉన్నత పాఠశాల విద్యాకమిటి ఎన్నిక నిలుపుదల జరిగిన తీరు ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖలో ఓ చీకటి రోజుగా చెప్పాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. టిడిపి హయాంలో తమ గ్రామంలో ఉన్న యూపీ పాఠశాలను విద్యార్థుల సంఖ్య తక్కువుగా ఉందంటూ ప్రాథమిక పాఠశాలకు మార్చడంతో హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చి వైసిపి ప్రభుత్వంలో అంచెలంచెలుగా మార్చిందన్నారు.

చుండి మోడల్ స్కూల్ ఎస్ఎంసి చైర్మన్‌గా చొప్పర వసంతరావు ఏకగ్రీవంగా ఎన్నిక

విశాలాంధ్ర-ఓలేటివారిపాలెం : కందుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు సూచనల మేరకు ఓలేటి వారిపాలెం మండలం చుండి గ్రామ ఏపీ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల ఎస్ఎంసి ఎన్నికల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చొప్పర చిన్న బ్రహ్మయ్య, గువ్వల నరసింహారావు,చెరువుపల్లి సాంబశివరావు కామినేని అశోక్, కళాశాల ప్రిన్సిపాల్ అయినటువంటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చైర్మన్గా చొప్పర వసంతరావు వైస్ చైర్మన్‌గా తిరుమల శెట్టి సంపూర్ణ, కమిటీ మెంబర్లుగా ఎన్నుకున్నారు.

పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు

విశాలాంధ్ర- కందుకూరు రూరల్ : పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా.అద్దంకి శ్రీధర్ బాబు కందుకూరు వేలం కేంద్రం 27ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో వారు వేలంను పరిశీలించారు. అనంతరం క్రొత్తగా నిర్మించిన పరిపాలన భవనాన్ని, ఆధునీకరించిన భవనాన్ని పరిశీలించారు. అనంతరం రైతులతో వారు మాట్లాడారు. రైతు సోదరులు అనధికార బారన్ ల నిర్మాణం చేపట్టవద్దని, పొగాకు బోర్డు అనుమతి ఇచ్చిన మేరకే పొగాకు పండించాలన్నారు. ప్రస్తుతం ఉన్న మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకుని అధిక ధరలకు పొలాలు, బారన్ లు కవులుకు తీసుకోవద్దని తెలిపారు.ప్రతి రైతు మోములో సంతోషాన్ని చూడడమే ఆయన లక్ష్యం అని తెలిపారు. పొగాకు బోర్డు ఎప్పుడు రైతు ఉన్నతికి తోడ్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొగాకు సెక్రటరీ దివి వేణుగోపాల్, రీజినల్ మేనేజర్ లక్ష్మణరావు, రామాంజనేయులు రైతు నాయకులు,రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంతంగా పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు

విశాలాంధ్ర - కొండాపురం: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రెండేళ్లకు ఒకసారి నిర్వహిస్తున్న పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు మండల వ్యాప్తంగా గురు వారం ప్రశాంతంగా జరిగాయి. ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్, ఓటర్ల జాబితా ప్రకటన దగ్గర నుంచి ఎన్నికలు పగడ్బందీగా నిర్వ హించేందుకు మండల విద్యాశాఖ అధికారులు, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకున్నారు. చైర్మన్, వైస్ చైర్మన్, ఎక్స్ అఫీషియో సభ్యుల ఎంపిక ప్రక్రియను ప్రధానోపాధ్యాయులు నిర్వహించారు. మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్ చైర్మెన్ గా భీమవరపు ఆదిలక్ష్మి, జడ్పీ హైస్కూల్ చైర్మెన్‌గా పొదిలి లక్ష్మణ్, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల చైర్మెన్‌గా మల్లెల శ్రీవాణి, కొండాపురం ప్రాథమిక పాఠశాల చైర్మెన్‌గా దావులూరు మల్లికార్జున, సాయి పేట జడ్పీ హైస్కూల్ చైర్మెన్‌గా మమత వైస్ చైర్మెన్ మాధవి ఎన్నుకున్నారు. గానికి పెంట పంచాయతీ పరిధిలో ఉన్న పెరికిపాలెం గానుగపెంట చైర్మెన్ ఎన్నికలను ఏకగ్రీవంగా కిలారి నరేంద్ర ఆధ్వర్యంలోఎన్నికయ్యారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం

విలేకరులు కావలెను

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో నెల్లూరు జిల్లాల్లో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పనిచేయవలసిన మండలాలు :

నెల్లూరు రూరల్, కావలి, కావలి రూరల్, ఆత్మకూరు, ఎ.ఎస్.పేట, కలువాయి, సైదాపురం, పొదలకూరు, టి.పి.గూడూరు, వెంకటాచలం, ఇందుకూరుపేట, చేజర్ల, కోవూరు, బుచ్చిరెడ్డిపాలెం, సంగం, అల్లూరు, దుత్తలూరు. వింజమూరు, కొడవలూరు, దగదర్తి

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబరు: 8074872332